www.samasamajam.in

# సమ సమాజం


ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | బుధ వారం, 23 నవంబర్ 2022 | ఎడిటర్ : గోనుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-193 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## మంత్రి మల్లారెడ్డి నివాసాలపై ఐటి దాడులు

- కొడుకు,బంధువుల ఇళ్లలోనూ సోదాలు
- భారీగా ఆస్తులు ఉన్నట్లుగా గుర్తింపు ?




**హైదరాబాద్,నవంబర్ 22 (సమ సమాజం):** తెలంగాణలో మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ శాఖ మెరుపు దాడులు చేసింది. హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలోని మల్లారెడ్డికి సంబంధించిన కార్యాలయాలు, బంధువుల ఇళ్లలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఐటీ శాఖ దాడులు నిర్వహిస్తోంది. ఇరుజిల్లాల్లో మొత్తం 50 చోట్ల ఐటీ శాఖ తనిఖీలు నిర్వహిస్తోంది. మల్లారెడ్డి యూనివర్సిటీ, మల్లారెడ్డి కాలేజీల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఇంకా మల్లారెడ్డి కూతురు కొడుకు, అల్లుడి నివాసాలతో పాటు మల్లారెడ్డి తమ్ముళ్ల నివాసాల్లో కూడా అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో మొత్తం 50 బృందాలు పాల్గొన్నట్లు తెలుస్తోంది. మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి ఇంట్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. కొంపల్లిలోని విల్లాలో నివాసం ఉంటున్న మహేందర్ రెడ్డి మల్లారెడ్డి కాలేజీలకు డైరెక్టర్‌గా ఉన్నారు. ఇటీవల, తెలంగాణలోని మరో మంత్రి గంగుల కమలాకర్ ఇళ్లల్లో ఐటీ రైడ్స్ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా, మరోమంత్రి ఇంట్లో ఐటీ రైడ్స్ జరగడం కలకలం రేపుతోంది. హైదరాబాద్ నగరంలోని పలువురు రాజకీయనేతలు, వ్యాపారవేత్తలపై ఐటీ శాఖ ఫోకస్ పెట్టింది. ఉదయం తెల్లవారుజాము నుంచే మంత్రి చామకూర మల్లారెడ్డి ఇళ్లు, ఆఫీసులు, యూనివర్సిటీ, మల్లారెడ్డి కాలేజీల్లో ఇన్ కం ట్యాక్స్ అధికారుల సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాలలో 50 చోట్ల ఐటీ శాఖ తనిఖీలు జరుగుతున్నాయి. మంత్రి మల్లారెడ్డి కూతురు, కొడుకులు మహేందర్ రెడ్డి, భద్రారెడ్డి, అల్లుళ్ళ నివాసాలతో పాటు మల్లారెడ్డి తమ్ముళ్ల ఇళ్లపై తనిఖీలు కొనసాగుతున్నాయి. మొత్తం 50 టీములుగా విడిపోయిన ఇన్ కం ట్యాక్స్ ఆఫీసర్లు

3లో



## పత్తి ధరలతో రైతుల్లో ఆనందం

### మార్కెట్లో పెరుగుతున్న ధరలతో లాభాలు



**ఆదిలాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** మార్కెట్‌లో పత్తికి మంచి రేటు పలుకుతుండడంతో రైతులు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత నెల నుంచి పత్తి మార్కెట్లోకి రావడం ప్రారంభమైంది. అయితే నవంబర్, డిసెంబర్‌లోనే పత్తి ఎక్కువగా మార్కెట్లోకి వచ్చే అవకాశాలు ఉండడంతో మంచిరేటు వస్తదనే ఆలోచనలో రైతులు ఉన్నారు. దళారులు రంగ ప్రవేశం చేసినప్పటికీ రాష్ట్రంలో వేర్వేరు ప్రాంతాలకు పత్తి తరలించేందుకు కూడా రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న ధర రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులకు ధర రూపంలో కాస్త ఊరట లభిస్తోంది. పత్తి సాగుచేసిన రైతులకు ఈ సీజన్‌లో అనుకున్నంత దిగుబడి

3లో

## ఫాం హౌస్ కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం

### జగ్గుస్వామికి లుక్‌ఔట్ నోటీసులు



**హైదరాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** ఫాం హౌస్ కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేయడంపై ఆరాతీస్తున్న అధికారులు ఆరోపణలు కేసుతో సంబంధం ఉన్న వారిని ప్రశ్నిస్తోంది. తాజాగా అడ్వొకేట్ శ్రీనివాస్, బీఎల్ సంతోష్, తుషార్, జగ్గు స్వామిలను సోమవారం విచారణకు పిలవగా శ్రీనివాస్ మినహా మిగిలిన ముగ్గురు గైర్హాజరయ్యారు. దీంతో అధికారులు పరారీలో ఉన్న జగ్గు స్వామిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఫాం హౌస్

3లో



2లో

## కాంగ్రెస్ పార్టీకి మర్రి రాజీనామా

- పార్టీని దిగజార్చారని విమర్శలు
- టీఆర్ఎస్‌కు తొత్తుగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యలు
- తనలాంటి వారికి గుర్తింపు లేకుండా పోయిందన్న ఆవేదన

**హైదరాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** ఈమధ్యే టీపీసీసీ తీరుపై తీవ్ర



2లో

## ఐటి దాడులపై నగరనేతల కీలక భేటీ

- మల్లారెడ్డి ఇళ్లపై దాడులను చర్చించిన నేతలు
- బిజెపి పిట్ట బెదరింపులకు భయపడబోమన్న తలసాని



2లో

## ఇండోనేషియాలో కొనసాగుతున్న సహాయకచర్యలు

- 162 మంది మృత్యువాత పడ్డట్లు గుర్తింపు
- ముమ్మరంగా శిథిలాల తొలగింపు చర్యలు

**జకర్తా, నవంబర్ 22 (సమ సమాజం):** ఇండోనేషియాపై భూకంపంలో ఇప్పటి వరకు 162మంది మృత్యువాత పడ్డారని సమాచారం. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. భూకంపంలో ఆస్పత్రి భవనాలూ దెబ్బతినడంతో ఎమర్జెన్సీ

## బిజెపి హెడ్ క్వార్టర్స్‌గా రాజ్‌భవన్

### మహా గవర్నర్ కోశ్యారీపై రౌత్ ఆగ్రహం



**ముంబై, నవంబర్ 22 (సమ సమాజం):** :మహారాష్ట్ర గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ ఛత్రపతి శివాజీ మహారాజ్‌పై చేసిన వ్యాఖ్యలపై ఎంపీ సంజయ్ రౌత్ మండిపడ్డారు. కోశ్యారీని గవర్నర్‌గా గుర్తించటం లేదన్నారు. కోశ్యారీ మహారాష్ట్రను అహహాస్యం చేసేలా మాట్లాడుతున్నారని సంజయ్

3లో

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీస్ సెంటర్

### స్వాగతించిన మంత్రి కెటిఆర్




**హైదరాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** ప్రముఖ ఇంటర్నేషన్ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ సెంటర్ హైదరాబాద్‌లో ఇవాళ ప్రారంభమైంది. దేశంలోనే రెండో అతిపెద్ద అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రీజియన్ సెంటర్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఆసియా ఫసిఫిక్ రీజియన్ ప్రకటించింది. కొత్త సెంటర్ 2030 నాటికి సుమారు రూ. 36,300 కోట్ల పెట్టుబడుటు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులతో సంవత్సరానికి సగటును 48 వేల

3లో

## కొత్త డిజైన్లలో సంక్రాంతి చీరలు, ధోవతులు

### రూ.243.96 కోట్ల మేరకు నిధులు విడుదల



**చెన్నై, నవంబర్ 22 (సమ సమాజం):** డిఎంకె అధికరాంలోకి వచ్చాక ఇప్పుడు మరోమారు సంక్రాంతి సందర్భంగాపేదలనుఅదుకునే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నది. ప్రతియేటా సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర

3లో

## రెండోరోజు సిట్ విచారణకు హాజరైన శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** ఫాం హౌస్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. కేసుకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న అడ్వొకేట్ శ్రీనివాస్ రెండోరోజు విచారణకు హాజరయ్యారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శ్రీనివాస్ విచారణ కొనసాగుతోంది. నిన్న విచారణలో భాగంగా సిట్ అధికారులు అడిగిన వివరాలతో ఆయన హాజరయ్యారు. మొబైల్ ఫోన్, బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను సిట్ కు సమర్పించారు. వాటి ఆధారంగా అధికారులు శ్రీనివాస్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. సోమవారం సైతం సిట్ ఆయనను 8

3లో



2లో

## దళితబంధు కోసం ఆందోళన

**నల్లగొండ, నవంబర్ 22 (సమ సమాజం):** దళితబంధు పథకం తమకు కూడా ఇవ్వాలంటూ అర్హులు ఆందోళన బాట పడుతున్నాయి. అధికార పార్టీ నాయకులు సూచించిన వారికే పథకం మంజూరు చేస్తుండటాన్ని నిరసిస్తూ ఆందోళనలకు దిగుతున్నారు. తాజాగా చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ముందు దళిత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. దళిత బంధు లబ్దిదారుల ఎంపిక

## గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

### సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి,నవంబర్22(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గ్రామీణ పరిస్థితులు పూర్తిస్థాయిలో మార్చేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ÷ఎఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ప్రాజెక్టులు నిర్మించి పంటలకు నీరందిస్తున్నారని. ఉచితంగా కరెంట్‌ను అందిస్తున్నారని, పండిన

3లో

## పెన్షన్లలో కోతలు తగవు: రేవంత్



**హైదరాబాద్, నవంబర్ 22 (సమ సమాజం):** మాటలు కోటలు దాటించడం చేతలతో వాతలు పెట్టడం కేసీఆర్ నైజమని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. లక్ష మంది అవ్వ, తాతల పెన్షన్ కోత విధించడం క్షమించరాని నేరం అని మండిపడ్డారు. ఈ మేరకు ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. సీఎం కేసీఆర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. 360 సాఫ్ట్‌వేర్‌తో కొత్త లిస్ట్ నుంచి పేర్లు తొలగించారని, కుటుంబంలో ఫోర్ వీలర్ బండి ఉన్నా, ఐదెకరాల పొలం ఉన్నా పింఛన్ రద్దు చేశారని.. టాటా ఏస్, ట్యాక్సీ కారు నడుపుకునే వాళ్ల కుటుంబాల్లోనూ ఇదే పరిస్థితి ఉందంటూ రేవంత్ రెడ్డి

3లో

## సంపాదకీయం

### గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభావం చూపేనా....!

సాధారణ ఎన్నికలకు మరో ఏడాదిన్నర గడువు ఉంది. ఈలోగా పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుతున్నాయి. ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకమే. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు ముగిసాయి. ఫలితాలు మాత్రం రావాల్సి ఉంది. గుజరాత్‌లో రెండు దఫాలుగా ఎన్నికలు జరగాల్సి ఉంది. గుజరాత్‌లో మరోమారు అధికారం నిలబెట్టుకునేందుకు బిజెపి సర్వశక్తులు ఒడ్డుతోంది. ఈ క్రమంలో మోడీ, అమిత్‌షాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్, ఆప్‌లు బిజెపికి గట్టి పోటీని ఇస్తున్నాయి.గతంతో పోలిస్తే బిజెపికి ఇక్కడ పరిస్థితులు అంత అనుకూలంగా లేవన్న వార్తలు వస్తున్నాయి. ఇచ్చిన హామీలు నెనరవేర్చకపోగా, ధరలు, జిఎస్టీ శరాఘాతంగా మారాయని వ్యాపారవేత్తలు సైతం ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, ఆప్‌లు కూడా తమ ప్రచారాన్ని ఉధృతం చేశాయి. బిజెపికి పోటీగా ఊరూవాడ ప్రచారాన్ని హోరెత్తిస్తూ అధికార పార్టీకి ముచ్చెమటలు పట్టిస్తున్నాయి.ఈ క్రమంలో గుజరాత్‌లో ఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఎక్కడ చూసినా సభలు, సమావేశాలతో హోరెత్తిపోతోంది. బిజెపి,కాంగ్రెస్ లు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. మోర్బీ వంతెన కూలిన ఘటనలో అసలైన దోషులపై ఇంత వరకు చర్యలు లేవని రాహుల్ గాంధీ విమర్శించారు. బిజెపితో వారికి గల సంబంధాలే ఇందుకు కారణమని అన్నారు. మరోవైపు ప్రధాని మోడీ కూడా కాంగ్రెస్‌పై అదే స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. దేశంలో గిరిజనుల ఉనికే కాంగ్రెస్‌కు పట్టడం లేదని అన్నారు. 40మందికి పైగా మరణానికి కారణమైన మోర్బీ వంతెన కూలిన ఘటనలో ఇంతవరకు అసలైన దోషులను పట్టుకోలేదని, వారిపై ఎలాంటి చర్యలు లేదని, పాలక బిజెపితో వారికి గల సత్సంబంధాలే ఇందుకు కారణమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. అసలైన దోషులపై ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని రాహుల్ ప్రశ్నించారు. గుజరాత్‌లో డిసెంబరు 1 నుండి 5వరకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రం గుండా జోడో యాత్ర సాగడం లేదు. ఇది ఓ రకంగా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. ప్రస్తుతం ఈ యాత్ర మహారాష్ట్ర గుండా వెళుతునుది, గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా రెండు ర్యాలీల్లో రాహుల్ పాల్గని ప్రసంగించారు. మరోవైపు గిరిజనులు అధికంగా గల జంబుసార్‌లో బిజెపి తరపున ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. దేశంలో గిరిజనుల ఉనికినే కాంగ్రెస్ విస్మరించిందని విమర్శించారు. నిజానికి గత రెండు దశాబ్దాలుగా అక్కడ అధికారం వెలగబెతున్న బిజెపి ఇప్పుడు కాంగ్రెస్‌పై విమర్శలు చేసి తప్పించుకోలేదు. ప్రజలు ఎవరివల్ల లాభం ఉందో అన్న అంచనాలో ఉన్నారు. అయితే కాంగ్రెస్‌కు జవ జీవాలు కల్పించేందుకు రాహుల్ చేపట్టిన జోడో యాత్ర ఏ మేరకు సత్ఫలితాలు ఇస్తుందన్నది చూడాలి. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూస్తుంటే జాలేస్తోంది. ఎనిమిదేళ్ల క్రితం వరకు కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించింది. ఆ పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రపంచంలో శక్తిమంతమైన నాయకురాలిగా గుర్తింపు పొందారు. గతమెంతో ఘనమన్నట్టుగా సాగిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత దుస్థితిలో ఉంది. కర్ణుడి చావుకు ఎన్నో కారణాలు అన్నట్టుగా కాంగ్రెస్ పరిస్థితి మారింది. దేశ రాజకీయాలను దశాబ్దాలపాటు శాసించిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చుక్కాని లేని నావలా తయారైంది. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హత్యానంతరం కాంగ్రెస్ పార్టీ బలహీనపడిపోవడం మొదలైంది. సోనియాగాంధీ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం కొనసాగినంత కాలం కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినప్పటికీ ఆ పార్టీ పునాదులు బలహీనపడటం మొదలైంది. దేశానికి స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ, ఆ తర్వాత యువతతో సంబంధాలు కోల్పోతూ వచ్చింది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణత్యాగాలు, స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పాత్ర గురించి ఈ తరానికి తెలియదంటే అతిశయోక్తి కాదు. దశాబ్దాలపాటు అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో అనేక అవలక్షణాలు ప్రవేశించాయి. అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంస్కరణలు తీసుకుని వచ్చింది. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు రాజభరణాలు రద్దు చేయడంతోపాటు ప్రైవేటు బ్యాంకు లను జాతీయం చేశారు. భూసంస్కరణల చట్టాన్ని తీసుకువచ్చారు. రాజీవ్ గాంధీ హయాంలో టెక్నాలజీకి పెద్దపీట వేశారు. సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం, విద్యా హక్కు చట్టాలను తీసుకువచ్చింది కాంగ్రెస్ పార్టీనే. అయితే ఈ చట్టాల ఫలాలను అనుభవిస్తున్న ప్రస్తుత తరానికి కాంగ్రెస్ పార్టీనే అందుకు కారణమని తెలియని పరిస్థితి! అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వ పోకడలకు పోయిన కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్షాలకు ప్రథమ శత్రువుగా మారింది. గతంలో ప్రతిపక్షాలు అన్నీ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా సంఘటిత మయ్యాయి. అదే సమయంలో వివిధ రాష్ట్రాలలో బలమైన నాయకులను కాంగ్రెస్ పార్టీ దూరం చేసు కుంటూ వచ్చింది. యూపీఏ హయాంలో పార్టీ అధిష్ఠానం చుట్టూ కోటరీ చేరి పార్టీకి చెదలు పట్టించారు. 2014 ఎన్నికల నాటికి నరేంద్ర మోదీ తెర మీదకు రావడంతో ఆయన రాజకీయ ఎత్తుగడలను గ్రహించలేక పోయిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కష్టాలు మొదలయ్యాయి. 2019 ఎన్నికల్లో రెండవసారి ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పరిస్థితి మరింత దిగజారింది. అనారోగ్య సమస్యలతో నాయకత్వ బాధ్యతలను సోనియాగాంధీ సక్రమంగా నిర్వహించలేని స్థితిలో ఇప్పుడు మల్లి కార్జున ఖర్గేకు అప్పగించారు. హిమాచల్,గుజరాత్‌ల్లో ఆయన పెద్దగా ప్రభావం చూపిన దాఖలాలు కానరావడం లేదు. పార్టీకి అండగా నిలవాల్సిన యువ నాయకుడు రాహుల్‌గాంధీ బాధ్యతల నుంచి తప్పు కోవడంతో కాంగ్రెస్‌లో నిస్తేజం ఆవరించింది. నిజానికి రాహుల్ సమర్థత నిరూపించుకునే పనిచేసి ఉంటే బాగుండేది. ఈ రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభావం చూపితేనే మనగుడ సాధ్యం. గుజరాత్÷-లో బిజెపి ఓడిపోతేనే విపక్షాలకు కూడా మళ్లీ గర్జించే ఛాన్స్ వస్తుంది. లేకుంటే మోడీ ఎత్తులకు చిత్తు కావాల్సి ఉంటుంది. ఈ క్రమంలో గుజరాత్ ప్రజలు ఎవరి వైపు నిలుస్తారన్నది చూడాలి.

పృద్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

## దళితబంధు కోసం ఆందోళన

మొదటి పేజి (తరువాయి) విషయంలో తమకు నచ్చిన వారికే సర్పంచ్ ఇచ్చారని ఆరోపిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు వారి అనుచరులకే ఇచ్చుకుంటున్నారని, సామాన్యులను, అసలైన అర్హులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నిజమైన పేద కుటుంబాలను లబ్దిదారులుగా ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ఆరుగురు మృత్యువాత




పాడేరు,నవంబర్22(సమ సమాజం): అల్లూరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు భద్రాచలం స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్తుండగా అల్లూరి జిల్లా చింతలూరు మండలం బొడ్డగూడెం గ్రామం వద్ద లారీ కారును ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. క్షతగాత్రులను పోలీసులు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి తాటాకు చప్పుల్లకు భయపడం

### ఐటీ దాడులపై మంత్రి తలసాని స్పందన



హైదరాబాద్,నవంబర్22(సమ సమాజం): బిజెపి తాటాకు చప్పుళ్లకు భయపడబోమని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. ఐటీ దాడులపై మంత్రి తలసాని స్పందించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు టార్గెట్ చేస్తున్నాయని, వాటిని ఎదుర్కొంటామన్నారు. ఈ దాడులను ముందే ఊహించామని, సీఎం కేసీఆర్ ముందే చెప్పారని గుర్తు చేశారు. ఈ రోజు వ్యవస్థలు మీచేతుల్లో ఉండొచ్చు.. రేపు మా చేతుల్లో ఉండవచ్చన్న ఆయన.. లక్ష్యం చేసుకొని దాడులు చేయడం సరికాదన్నారు. ఏదైనా ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, దేశ చరిత్రలో ఇలాంటి విధానాలను ఎప్పుడూ చూడలేదన్నారు. లక్ష్యంగా చేసుకున్న దాడులకు టీఆర్ఎస్ నాయకత్వం భయపడదని స్పష్టం చేశారు. జరుగుతున్న పరిణామాలను ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్తామని, ప్రజలను చైతన్యం చేసి ఏంటనేది వ్యవస్థలకు చూపిస్తామన్నారు. అంత భయపడితే హైదరాబాద్‌లో ఎందుకుంటామన్న మంత్రి.. ఏం జరుగుతుందో భవిష్యత్‌లో చూస్తారన్నారు. ఈ నెల 27న టీఆర్ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తామని, 15 నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించనున్నట్లు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీకి మర్రి రాజీనామా

మొదటి పేజి (తరువాయి) అసహనం వ్యక్తం చేసిన సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి ఎట్టకేలకు కంగ్రెస పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోనియాగాంధీకి పంపారు. ఈ మేరకు ఆయన మీడియా సమక్షంలో ఈ విషయాన్ని వెల్లడించారు. 8 పేజీల రాజీనామా లేఖను పంపానని.. రాష్ట్రంలో పరిస్థితులు, పార్టీ దుస్థితిపై వివరించానని అన్నారు. తెలంగాణలో ప్రతిపక్ష పాత్ర పోషించడంలో కాంగ్రెస్ విఫలమైందన్న మర్రి.. మంగళవారం నుంచి హోంగార్డుగా ఉండదలుచుకోలేదని అన్నారు. ఎంతో బాధతో పార్టీ అనుబంధం తెంచుకుంటున్నానని.. కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతోందని విమర్శించారు. ఈ సందర్భంగా తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి మర్రిచెన్నారెడ్డి కాంగ్రెస్‌ను రాష్ట్రంలో ఎందుసార్లు అధికిరంలోకి తీసుకుని వచ్చిన విషయాన్నిగుర్తుచేశారు. అలాగే ఆయనను ఎలా కుర్చీ దింపారో కూడా తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చేయి గుర్తు రావడం కోసం తన తండ్రి చేసిన కృషిని కూడా వివరించారు. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ నేతలు టీఆర్ఎస్‌తో కుమ్మక్కు అయ్యారన్న సమాచారం ప్రజల్లోకి వెళ్లిందన్న ఆయన.. ఉత్తమ్ పీసీసీ చీఫ్ అయ్యాక అన్ని ఎన్నికల్లో పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. పార్టీ ఇంచార్జ్‌లు, నేతలను సమన్వయం చేయలేదని.. పీసీసీ చీఫ్ లకు ఇంచార్జ్ లు ఏజెంట్లుగా మారిపోయారని విమర్శించారు. పార్టీకి ఇది పెద్ద మైనస్ పాయింట్ గా మారిందని వివరించారు. పార్టీలో డబ్బు ప్రభావం చాలా పెరిగిపోయిందన్నారు మర్రి. పీసీసీ చీఫ్ పదవి కోసం రూ.25 కోట్లు ఇచ్చారని ఓ ఎంపీ ఆరోపించారని గుర్తు చేశారు. పార్టీ జనరల్ సెక్రెటరీ వేణుగోపాల్ కూడా బాధ్యత వహించాలని.. సోనియా కూడా ఏమీ చేయలేక నిస్సహాయురాలిగా మిగిలిపోయారని తెలిపారు. దుబ్బాకలో కాంగ్రెస్‌కు డిపాజిట్ కూడా దక్కలేదని.. పార్టీలో ఎవరు డబ్బు ఇస్తే వాళ్ల మాట చెల్లుబాటు అవుతోందని విమర్శించారు. ఆనాడు కుంతియా ఎవరికీ తెలీయకుండా 17 మంది పీసీసీ చీఫ్ ఆశావాహుల లిస్ట్ పంపారని అన్నారు. అధిష్టానాన్ని కన్ఫ్యూజ్ చేయడానికి ఉత్తమ్ ఇలా చేయించారని ఆరోపించారు. 2018లో పార్టీ గెలిస్తే తన ఖాతాలో వేసుకోవచ్చని ఆయన అలా అనుకుని ఉండొచ్చన్నారు. అయినా.. ఏ సర్వే ఆధారంగా గత ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వలేదో చెప్పాలని శశిధర్ రెడ్డి నిలదీశారు. తెలంగాణలో ఏం జరుగుగుతుందో మాణిక్కం ఠాగూర్ కు కూడా అర్థం కావడం లేదని విమర్శించారు. తార్నాకలోని నివాసంలో ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ ఆయనను ఆరు సంవత్సరాల పాటు పార్టీ నుంచి బహిష్కరించిన విషయం తెలిసిందే. మీడియాతో మాట్లాడుతూ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు వెల్లడించారు.చాలా బాధతో రాజీనామాను చేస్తున్నానని, ప్రతిపక్షంగా కాంగ్రెస్ విఫలమైందన్నారు. పూర్తి వివరాలతో సోనియా గాంధీ లేఖ రాసినట్లు తెలిపారు. కఠినమైన నిర్ణయం తీసుకోకుండా ఉండలేకపోయానని, పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతుందని, తెలంగాణ బాగు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు.కాంగ్రెస్ ప్రజల పక్షాన పోరాటం చేసిన కాంగ్రెస్ అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, కాంగ్రెస్‌లో నేటి పరిస్థితి ఊహించలేదన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్‌పై మండిపడ్డారు. మాణిక్కం ఠాగూర్ పుట్టక ముందు నుంచి రాజకీయాలు చూస్తున్నానన్నారు. ఉత్తమ్‌కుమార్ పీసీసీ అధ్యక్షుడు అయ్యాక అన్ని ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయిందని ఆరోపించారు. తెలంగాణలో ఇలాంటి పరిస్థితిని తాను ఎప్పుడూ చూడలేదన్నారు. పార్టీలో పరిస్థితి రోజురోజుకీ దిగజారిపోతోందన్నారు. ప్రజల కోసం పని చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు.

## ఐటి దాడులపై నగరనేతల కీలక భేటీ

మొదటి పేజి (తరువాయి) హైదరాబాద్,నవంబర్22(ఆర్ఎన్ఎ):తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అత్యవసరంగా భేటీ అయ్యారు. ఈ సమావేశానికి హైదరాబాద్ నగరానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనాలపై చర్చించేందుకే నేతలు భేటీ అయినట్లు చెబుతున్నారు. అయితే మంత్రి మల్లారెడ్డి నివాసం, కార్యాలయాల్లో ఐటీ సోదాల నేపథ్యంలో టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల భేటీ రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఐటీ దాడల అంశంపై చర్చించేందుకే వారంతా సమావేశ మైనట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మంగళవారం ఉదయం నుంచి మంత్రి మల్లారెడ్డి నివాసంతో పాటు ఆఫీసులు, యూనివర్సిటీ, కాలేజీల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. బృందాలుగా ఏర్పడి హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్?గిరి, రంగారెడ్డి జిల్లాల్లో 50 చోట్ల ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. మంత్రి మల్లారెడ్డి కూతురు, కొడుకులు మహేందర్ రెడ్డి, భద్రారెడ్డి, అల్లుళ్ళ నివాసాలతో పాటు మల్లారెడ్డి తమ్ముళ్ల ఇళ్లపై తనిఖీలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో ఐటీ, ఈడీ దాడులపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ దేశ వ్యాప్తంగా దాడులు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతోందన్నారు. తాటాకు, బీజేపీ బెదిరింపులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. దాడులను ఎలా ఎదుర్కోవాలో తమకు తెలుసని అన్నారు. అధికారం శాశ్వతం కాదు.. ఇవ్వాళ మీరు ఉన్నారు రేపు మారినప్పుడు ఈ సంప్రదాయం కొనసాగుతుందని మర్చిపోవద్దు అంటూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

## భద్రాద్రి జిల్లాలో దారుణం

**అటవీ అధికారిపై గొడ్డలితో గుత్తికోయల దాడి**

**ఆస్పత్రికి తరలిస్తుండగా రేంజర్ శ్రీనివాసరావు మృతి**

**మంత్రి ఇంద్రకణ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి**



భద్రాద్రికొత్తగూడెం,నవంబర్22(సమ సమాజం): భద్రాద్రి జిల్లాలో దారుణం జరిగింది.పోడును అడ్డుకున్న అటవీశాఖ అధికారిని హత్యాయత్నం జరిగింది. గొడ్డలితో గుత్తికోయలు దాడి చేయగా ఆస్పత్రికి తరలిస్తుండగా ఆయన మృత్యువాత పడ్డాడరు. ఈ ఘటనపై అటవీశాఖ మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అటవీ శాఖ రేంజ్ అధికారిపై ఆదివాసీలు గొడ్డలితో దాడి చేశారు. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. రేంజర్ శ్రీనివాసరావు మండల అధికారి సంజీవరావుతో కలసి అడవుల్లో చెట్లు నరుకుతున్న గుత్తి కోయల వద్దకు వెళ్లారు. చెట్లను నరకవద్దని గుత్తి కోయలకు అధికారులు ఇద్దరూ సూచించారు. తమను అడ్డుకోవద్దని అధికారులను బెదిరించారు. అంతటితో ఆగకుండా రేంజర్ శ్రీనివాసరావుపై గొడ్డలితో దాడి చేశారు. దీంతో రేంజర్ శ్రీనివాసరావు అక్కడే పడిపోయారు. తీవ్ర రక్తస్రావంతో బాధ పడుతున్న శ్రీనివాసరావును అటవీ సిబ్బంది హుటాహుటిన కొత్తగూడెం ఆస్పత్రికి తరలించారు. అధికారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో.. మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావును మెరుగైన చికిత్స నిమిత్తం కొత్తగూడెం నుంచి ఖమ్మం జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. అధికారి మృతిపట్ల అటవీశాఖ సిబ్బంది సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ పరిధిలో గుత్తి కోయలు అటవీ ప్రాంతంలో చెట్లు నరుకుతున్నట్లు అధికారులకు సమాచారం అందించింది. దీంతో రేంజర్ శ్రీనివాసరావు మండల అధికారి సంజీవరావుతో కలసి అడవుల్లో చెట్లు నరుకుతున్న గుత్తి కోయల వద్దకు వెళ్లారు. చెట్లను నరకవద్దని గుత్తి కోయలకు అధికారులు ఇద్దరూ సూచించారు. తమను అడ్డుకోవద్దని అధికారులను బెదిరించారు. అంతటితో ఆగకుండా రేంజర్ శ్రీనివాసరావుపై గొడ్డలితో దాడి చేశారు. దీంతో రేంజర్ శ్రీనివాసరావు అక్కడే పడిపోయారు. గుత్తికోయల దాడిలో రేంజర్ శ్రీనివాసరావు మరణించడం పట్ల అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యుల కు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస రావు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తుంటే, విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులు చేయడం సరికాదన్నారు. అటవీ ఆక్రమణలను సహించేది లేదని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అటవీ అధికారులు మనోస్థైర్యం కొల్పోవద్దని సూచించారు. దాడి చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునారావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఇండోనేషియాలో కొనసాగుతున్న సహాయకచర్యలు



మొదటి పేజి (తరువాయి) బృందాలు క్షతగాత్రులకు రోడ్లపైనే చికిత్సలు నిర్వహించాయి. బాధితులు హాహాకారాలు చేస్తుండగా, వైద్యులు ఫ్రాక్చర్ అయిన వారి కాళ్లు, చేతులకు కట్లు వేయడం.. అటెండెంట్లు, వలంటీర్లు సెలైన్ బాటిళ్లను చేతులో పట్టుకుని, క్షతగాత్రులకు గ్లూకోజ్ ఎక్కించడం వంటి దృశ్యాలు కనిపించాయి. రీజినల్ ఆస్పత్రిలో నవజాత శిశువులను కూడా రోడ్డు పక్కనే ఓ టార్పాలిన్‌పై సపర్యలు చేయడం వంటి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంబులెన్స్‌లు అందుబాటులో లేకపోవడంతో.. ఆటో ట్రాలీలు, ఇతర వాహనాల్లో క్షతగాత్రులను తరలించారు. 10 గంటల వ్యవధిలో 62 సార్లు భూమి కంపించింది. సోమవారం మధ్యాహ్నం 10-15 సెకన్లపాటు ప్రధాన భూభాగమైన జావాలో 5.6 తీవ్రతతో బీభత్సం సృష్టించిన భూప్రకోపం 162 నిండు ప్రాణాలను బలిగొంది. సాయంత్రం 7 గంటల వరకు ఇదే ప్రాంతంలో 1.5 నుంచి 4.8 తీవ్రతతో మొత్తం 62 సార్లు భూమి కంపించింది. రాత్రి 9.16కు జకర్తా వాయవ్య ప్రాంతంలో పాపువా దీవుల్లో 5.1 తీవ్రతతో భూకంపం వచ్చింది. అక్కడ కూడా జనావాసాలు పెద్దసంఖ్యలో నేలమట్టమైనట్లు తెలుస్తోంది. అక్కడ మరణాల సంఖ్య తెలియాల్సి ఉంది. మధ్యాహ్నం 12.30 సమయంలో తొలుత జావాలోని సియాంజుర్ నగరం కేంద్రంగా భూగర్భంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. 10-15 సెకన్లపాటు భూమి కంపించడంతో జావా ద్వీపం వణికిపోయింది. 162 మంది మృతిచెందినట్లు ఇండోనేషియా జాతీయ విపత్తుల సంస్థ చీఫ్ సుహర్యంటో వెల్లడించారు. సియాంజుర్‌లో ఓ ఇస్లామిక్ బోర్డింగ్ స్కూల్, రీజినల్ ఆస్పత్రితోపాటు.. పలు ఆవాస ప్రాంతాలు, నాలుగు ప్రభుత్వ కార్యాలయాలు, ఒక ప్రార్థన మందిరం, మూడు స్కూళ్ల గోడలు కుప్పకూలాయి. ఇక్కడే మృతుల సంఖ్య అధికంగా ఉందని, మరణించిన వారిలో చిన్నారులే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు. 700 మందికి పైగా గాయపడినట్లు తెలిపారు. వందల ఇళ్లు, అపార్ట్‌మెంట్లు ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద మరికొందరు చిక్కుకుని ఉంటారని, మరణాల సంఖ్య పెరిగే ప్రమాదముందని సియాంజుర్ నగర పరిపాలన అధికారి సుహెర్మాన్ ఆందోళన వ్యక్తం చేశారు. వరుస ప్రకపంనల కారణంగా మరణాల సంఖ్య పెరిగిందని పశ్చిమ జావా గవర్నర్ పేర్కొన్నట్లు కథనాలను ప్రసారం చేశాయి. మృతుల్లో చిన్నారులే అధికంగా ఉన్నట్లు గవర్నర్ చెప్పినట్లు పేర్కొన్నాయి. విపత్తు నిర్వహణ సంస్థ చేపట్టిన సహాయక చర్యలకు ప్రతికూల వాతావరణంతో ఆటంకాలేర్పడినట్లు బీఎన్‌పీబీ అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా బోగోర్-సియాంజుర్ రహదారిపై కొండ చరియలు విరిగిపడ్డాయని వివరించారు. వర్షం పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ పేర్కొందని, అదే జరిగితే వరదలతో మరింత ముప్పు పొంచి ఉంటుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ గుడారాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రజలను తరలిస్తున్నట్లు జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 13 వేల మంది పౌరులు నిరాశ్రయులైనట్లు తెలిపారు. 2,272 ఇళ్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం భూకంపం ధాటికి వణికిపోయామని సియాంజుర్‌లో ఓ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి అంతర్జాతీయ వార్తాసంస్థలతో చెప్పారు. జనావాసాల్లో ప్రజలు ఇళ్ల నుంచి వీధుల్లోకి పరుగులు తీశారు. ఇరుకు వీధులు ఉన్న పశ్చిమ సియాంజుర్‌లో సహాయక చర్యలకు ఆటంకాలేర్పడ్డాయి. వరుస ప్రకంపనల నేపథ్యంలో ప్రజలు ఆరుబయటే ఉండాలని అధికారులు సూచించారు. ఇళ్లు, ఇతర మౌలిక వసతులు దెబ్బతిన్నాయని, నష్టాన్ని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. మొదటి భూకంపం వచ్చిన కొద్దిసేపటికి ఇళ్లలో వస్తువులను తెచ్చుకునేందుకు పౌరులు వెళ్లారని, ఆ సమయంలో భూమి మళ్లీ ప్రకంపించడంతో శిథిలాల కింద చిక్కుకుపోయారని స్థానిక వార్తా సంస్థలు వెల్లడించాయి.

## బ్రహ్మోత్సవాల నిర్వహణకు ముహూర్తం ఖరారు

**జనవరి 23 నుచి ఫిబ్రవరి 2న శోభాయాత్రతో ముగింపు**

**మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి**





కరీంనగర్,నవంబర్22(సమ సమాజం): కరీంనగగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి 6వ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహణకు ముహూర్తం ఖరారు అయ్యింది. మంగళవారం నగరంలోని టవర్ సర్కిల్ ప్రధాన మార్కెట్ పురాతన వేంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి వివరాలు వెల్లడించారు. జనవరి 23 నుంచి నాలుగు రోజుల పాటు శ్రీవారి బ్రహ్మోత్సవాల అధ్యాయనోత్సవాలు జరుగుతాయని, జనవరి 27 నుంచి ఫిబ్రవరి 01 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఫిబ్రవరి 2 న ఎన్నడూ ఎరగని రీతిలో శోభాయాత్ర జరుపుతామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు నిత్యాన్నదానంతో పాటు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.శ్రీవారి కల్యాణం సందర్భంగా కల్యాణానికి హాజరైన భక్తులకు అమ్మవారి పసుపు, కుంకుమ అక్షింతలతో పాటు 10వేల లడ్డు ప్రసాదాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. వందఏళ్ల చరిత్ర ఉన్న ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించగలగడం తమ అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, నాయకులు చల్లా హరిశంకర్, నందలి మహిపాల్, గంప రమేష్, గోగుల ప్రసాద్, ఆలయ ఈవో, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి మల్లారెడ్డి నివాసాలపై ఐటి దాడులు



(మొదటి పేజి తరువాయి) తనిఖీలు కొనసాగిస్తున్నారు. మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి ఇంట్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. కొంపల్లిలోని విల్లాలో నివాసం ఉంటున్నారు మహేందర్ రెడ్డి. మైసమ్మగూడ, మేడ్చల్ ప్రాంతాల్లో విస్తరించి వున్న మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ సోదాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. మల్లా రెడ్డి యూనివర్సిటీ ,మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలో సోదాలు చేస్తున్నారు ఐటీ శాఖ అధికారులు. పలు రియల్ ఎస్టేట్ సంస్థల్లో కూడా పెట్టుబడి పెట్టారు రాజశేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి. కాలేజీలు రియల్ ఎస్టేట్ రంగాల్లో మొత్తాన్ని కూడా డైరెక్టర్ గా ఉన్నారు మల్లారెడ్డి అల్లుడు, కుమారుడు. కొంపల్లిలోని పాం మెడోస్ విల్లాలో ఉదయం నుంచి ఈ సోదాలు జరుగుతున్నాయి. మల్లారెడ్డి కాలేజీలకు మంత్రి మల్లారెడ్డి కొడుకు మహేందర్ రెడ్డి డైరెక్టర్ గా ఉన్నారు. మంత్రి అల్లుడు రాజశేఖర్ రెడ్డి సహా వారి బంధువుల ఇండ్లల్లోనూ ఏకకాలంలో ఐటీ తనిఖీలు చేస్తోంది. మంత్రి మల్లారెడ్డి కి చెందిన కండ్లకోయా లోని అటఖీ ఇంజనీరింగ్ కాలజీల్లో ఐటీ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి వచ్చిన ఐటీ టీమ్స్ ఈ సెర్చ్ ఆపరేషన్ లో పాల్గొంటున్నట్లు తెలిసింది. మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లాలోని పలుప్రాంతాలలో అధికారులు పెద్ద ఎత్తున ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. యూనివర్శిటీతో కలిపి 38 ఇంజనీరింగ్ కాలేజీలు మల్లారెడ్డికి ఉన్నాయి. మెడికల్ కాలేజీలు రెండు నారాయణ హృదయాలయ, మల్లారెడ్డి మెడికల్ కాలేజీలు.. మొత్తం 6కు పైగా పాఠశాలలు, పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, వందల ఎకరాల భూములు, దేవరాంజల్, షామీర్ పేట్, జవహర్ నగర్, మేడ్చల్, ఘట్కేసర్, కీసరలో భారీగా ఆస్తులు ఉన్నట్లు సమాచారం.

# పత్తి ధరలతో రైతుల్లో ఆనందం



(మొదటి పేజి తరువాయి) రాకపోయినప్పటికీ గతేడాది కూడా పత్తి ఏరడం చివరి దశకు చేరుకున్న టైంలో రేటు పెరిగింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సారి రైతులు జాగ్రత్త పడుతున్నారు. ఒకే సారి ఏరకుండా, చెట్లపైనే పత్తి వాడిపోకుండా ఉండేలా చర్యలు చేపడుతున్నారు. అక్కడకక్కడ వర్షాలు వస్తాయనుకుంటున్న ప్రాంతాల్లో మాత్రం పత్తి నిల్వ చేసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మొదటి దశలో వచ్చిన పత్తి కంటే నవంబర్, డిసెంబర్‌లో వచ్చే పత్తికే ఎక్కువ డిమాండ్ ఉంటుందని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు. ఫస్ట్ పికింగ్‌లో పత్తి నాణ్యత ఉండకపోవడంతో అంత రేటు పలకదని, కానీ ప్రస్తుతం మార్కెట్లోకి వస్తున్న పత్తికి మంచి డిమాండ్ ఉందని అంటున్నారు. ప్రస్తుతం క్వింటాల్ పత్తి రూ.8 వేల నుంచి రూ.10 వేలు పలుకుతోంది.డిసెంబర్ చివరి నాటికి ఈ రేట్ మరింత పెరిగే అవకాశాలు ఉండొచ్చని కూడా చెబుతుండడంతో రైతులు పత్తిని నిల్వ చేసుకుంటున్నారు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర కంటే మార్కెట్లో పత్తికి రేటు ఎక్కువగా ఉండటంతో సీసీఐ సెంటర్లు ఓపెన్ చేయలేదు. మద్దతు ధర రూ. 6,100 నుంచి రూ.6,380 వరకు ఉంది. మద్దతు ధరకు మించి 2,3 వేలు ఎక్కువగా వస్తుండడంతో సెంటర్లు ఓపెన్ చేయలేదని మార్కెటింగ్ అధికారుఉల తెలిపారు. రైతులు దళారుల బారిన పడి నష్టపోవద్దని మార్కెట్లో మంచి రేటు పలుకుతోందన్నారు.

# ఫాం హౌస్ కేసులో సిట్ దర్యాప్తు వేగవంతం

(మొదటి పేజి తరువాయి) కేసుకు సంబంధించి జగ్గు స్వామికి నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే ఆయన అందుబాటులోకి రాకపోవడంతో కేరళలోని ఓ ఆశ్రమ ప్రతినిధులకు నోటీసులు ఇచ్చారు. తాజాగా విచారణకు ఆయన గైర్హాజరుకావడంతో సిట్ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తులో భాగంగా సిట్ ఈ వ్యవహారంతో సంబంధమున్న వారందరినీ ప్రశ్నిస్తోంది. ఈ నేపథ్యంలో నిన్న నలుగురిని విచారణకు పిలవగా అడ్వొకేట్ శ్రీనివాస్ ఒక్కరే హాజరయ్యారు. విచారణలో భాగంగా ఆయనను కొన్ని గంటల పాటు ప్రశ్నించిన అధికారులు ఇవాళ కూడా సిట్ ఎదుట హాజరుకావాలని ఆదేశించారు.

## బిజెపి హెడ్ క్వార్టర్స్‌గా రాజ్‌భవన్

(మొదటి పేజి తరువాయి) రౌత్ మండిపడ్డారు. గవర్నర్ బీజేపీ కార్యకర్తలా పనిచేస్తున్నారని, రాజ్ భవన్ ను బీజేపీ హెడ్ క్వార్టర్ గా మార్చేశారని సంజయ్ రౌత్ ఆరోపించారు. రాష్ట్రంలో గవర్నర్ గౌరవం ముగిసిందని అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రపంచలోని మరే ఇతర వ్యక్తితోనూ పోల్చలేరన్నారు. మహారాష్ట్ర గవర్నర్‌ను బయటకు పంపాలన్న ఎన్‌సీపీ, శివసేన (షిండే గ్రూపు) నేతల డిమాండ్‌పై సంజయ్ రౌత్ స్పందించారు. ఇది కేవలం తమ భావన మాత్రమే కాదని అధికార ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా అదే కోరుకుంటున్నారని కానీ బహిరంగంగా వ్యక్తం చేయడం లేదని సంజయ్ అన్నారు. ఔరంగాబాద్‌లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మరత్వాడా యూనివర్సిటీలో శనివారం నిర్వహించని ఓ కార్యక్రమంలో గవర్నర్ భగత్ సింగ్ కొశ్యారీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ఓల్డ్ ఐడల్ అని అన్నారు.

## బండి సంజయ్ ఐదో విడత పాదయాత్రకు నిర్ణయం

**28న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర ప్రారంభం**

**బాసర సరస్వతి అమ్మవారి పూజతో మొదలు**



హైదరాబాద్,నవంబర్22(సమ సమాజం): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్రకు సిద్ధమయ్యారు. నవంబర్ 28న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర ప్రారంభించనున్నారు. 28న బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన అనంతరం యాత్ర మొదలుపెట్టనున్నారు. అదే రోజున భైంసాలో ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంభ సభ నిర్వహించనున్నారు. డిసెంబర్ 15 లేదా 16వ తేదీ వరకు బండి సంజయ్ యాత్ర కొనసాగే అవకాశముంది. ఐదో విడతలో కరీంనగర్ లో ముగింపు సభ నిర్వహించనున్నారు. కేసీఆర్ కుటుంబ- అవినీతి, -నియంత పాలనకు వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఇప్పటి వరకు 4 విడతలుగా పాదయాత్ర చేశారు. మొత్తం 21 జిల్లాల్లోని 13 లోక్ సభ, 48 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 1,178 కిలో మీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. బండి సంజయ్ నాల్గో విడత పాదయాత్రను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. హైదరాబాద్ శివారులోని 9 నియోజకవర్గాలను కవర్ చేస్తూ 10 రోజుల పాటు పాదయాత్ర కొనసాగింది. ఇదే సమయంలో మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూల్ రావడంతో ఐదో విడత ప్రజాసంగ్రామ యాత్ర ఆలస్యమైంది.

## గ్రామీణ ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజి తరువాయి) పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా విరివిగా పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం ఎక్కడా లేదని ఒక్క తెలంగాణలో మాత్రమే అత్యధిక పెన్షన్లు ఇస్తున్నారని వివరించారు. పేదింటి పెళ్లికి ప్రభుత్వం కానుక, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు, గర్భిణులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని తెలిపారు.

# పెన్షన్లలో కోతలు తగవు: రేవంత్

(మొదటి పేజి తరువాయి) స్పందించారు. మాటలతో కోటలు దాటించడం.. చేతలతో వాతలు పెట్టడం కేసీఆర్ నైజం అంటూ మండిపడిన రేవంత్ రెడ్డి కట్ చేసిన పెన్షన్లు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## వచ్చే ఎన్నికల్లో పొత్తు కుదరకుంటే పోటీ తప్పదు

**సిపిఐ నేత కూనంనేని సాంబశివరావు వెల్లడి**



హైదరాబాద్,నవంబర్22(సమ సమాజం): వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ సిట్టింగ్ సీట్లు మార్చేది లేదంటూ వచ్చిన వ్యాఖ్యలపై సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పందించారు. తమకు రావాల్సిన సీట్లు ఇవ్వకపోతే.. తాము మద్దతు నుంచి తప్పుకుని పోటీ చేస్తామని చెప్పారు. ఇప్పటికే 119 అసెంబ్లీ సెగ్మెంట్‌లో భూత్ స్థాయి కమిటీలు వేస్తున్నామని.. టీఆర్‌ఎస్‌తో పొత్తు కుదరకపోతే తాము ఒంటరిగానే పోటీ చేస్తామన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వమే తమ వద్దకు రావాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎల్బీనగర్ లోని ఓ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎన్నో అడ్డంకులు వచ్చినా ఆర్టీసి హక్కుల కోసం కొట్లాడింది యూనియన్ అని గుర్తు చేశారు. హుజూర్ నగర్ ఎన్నికల్లో అధికార పార్టీపై... మద్దతు ఇచ్చి ఆర్టీసీ కార్మికుల కోసం ఉపసంహరించుకున్నామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుడు శ్రీనివాస్ రెడ్డి మృతితో పెద్ద ఎత్తున ఆందోళనలు చేసి కార్మిక ఉద్యమాన్ని నడిపించామని అన్నారు. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కష్టాల్లో ఉన్న కార్మికుల సమస్యల కోసం పోరాడుతూనే ఉంటామని కూనంనేని సాంబశివరావు అన్నారు.

## కొత్త డిజైన్లలో సంక్రాంతి చీరలు, ధోవతులు

(మొదటి పేజి తరువాయి) ప్రభుత్వం బియ్యం రేషన్ కార్డులు కలిగిన పేదలందరికీ ఉచిత చీరలు, ధోవతులు పంపిణీ చేస్తున్నది. దీనిని మరోమారు కొనసాగించాలనిచూస్తోంది. పదేళ్ల తర్వాత సరి కొత్త డిజైన్లతో సంక్రాంతికి ఉచిత చీరలు, ధోవతులు పంపిణీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నిర్ణయించారు. వచ్చే జనవరి మొదటివారంలో పంపిణీచేయనున్న ఈ సంక్రాంతి చీరలు, ధోవతుల తయారీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.243.96 కోట్ల మేరకు నిధులు కూడా కేటాయించింది. ఈ మేరకు వచ్చే సంక్రాంతికి 1.80 కోట్ల మంది పురుషులు, 1.80 కోట్ల మంది మహిళలకు ఉచిత చీరలు, ధోవతులు పంపిణీ చేయనున్నారు. ఈ ఉచిత చీరలు, ధోవతుల పంపిణీపై సిఎం స్టాలిన్ ఇప్పటికే అధికారులతో చర్చించారు. జిల్లాల వారీగా చీరలు, ధోవతులను సంక్రాంతికి వారం రోజులకు ముందే పంపిణీ చేయాలని స్టాలిన్ అధికారులను ఆదేశించారు. వీటి పంపిణీ సందర్భంగా రేషన్ షాపుల వద్ద రద్దీని క్రమబద్ధీకరించేందుకు చర్యలు చేపట్టాలని కూడా కోరారు. సంక్రాంతికి పంపిణీ చేయడానికి సిద్ధం చేసిన కొత్త డిజైన్లలో తయారైన చీరలు, ధోవతులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలోనే ఉచిత చీరలు, ధోవతులు పంపిణీ చేయనున్న తేదీలను కూడా అధికారికంగా ప్రకటించనున్నారు.

# భారత్ జోడోలో పెయిడ్ ఆర్టిస్టుల

**బిజెపి విమర్శలను తిప్పికొట్టి కాంగ్రెస్**

**రాహుల్ యాత్రతో వణుకుతోందన్న సచిన్ సావంత్**



న్యూఢిల్లీ,నవంబర్22(సమ సమాజం): భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీతో పాటు నడవడం కోసం నటీనటులకు సొమ్ము చెల్లిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. పెయిడ్ ఆర్టిస్టులు వెంట ఉంటున్నారని ఆరోపించింది. మధ్యప్రదేశ్‌లో జరిగే యాత్రలో పాల్గొనాలని పిలుపునిస్తున్నట్లు తెలిపే ఓ వాట్సాప్ సందేశాన్ని ఈ ఆరోపణలకు మద్దతుగా చూపించింది. గాంధీతో 15 నిమిషాలపాటు నడవడం కోసం నటీనటులు తమకు నచ్చిన సమయాన్ని ఎంపిక చేసుకోవచ్చునని ఈ సందేశం చెప్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ స్పందిస్తూ, ఈ వాట్సాప్ సందేశాన్ని ఎవరు పంపించారో చెప్పడం లేదని, కేవలం యాత్రను అపఖ్యాతిపాలు చేయడానికే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది. మహారాష్ట్రలో భారత్ జోడో యాత్రలో సినీ నిర్మాత, దర్శకుడు అమోల్ పాలేకర్ పాల్గొన్న తర్వాత బీజేపీ నేతలు ఈ ఆరోపణలు ప్రారంభించారు. బీజేపీ నేత అమిత్ మాలవీయ మంగళవారం ఇచ్చిన ట్వీట్‌లో, ఓ నాయకుడిగా రాహుల్ గాంధీ యోగ్యత, లక్షణాలు కొత్తదనాన్ని సంతరించుకోవడం అటుంచి, ఆయన యాత్ర సాధించినది ఏమిటంటే, ఆయన చుట్టూ సొంత డబ్బా కొట్టే కోటరీ ఎదుగుదలకు ప్రోత్సహం లభించింది. ఇలాంటి చెల్లింపు ప్రజా సంబంధాల వల్ల మరింత హాని జరుగుతోంది. అయితే కొంత సొమ్ము కోసం అయినా రాహుల్‌తో కలిసేందుకు ఇష్టపడుతున్నవారు ఎవరని ప్రశ్నించారు. అమిత్ మాలవీయ ప్రశ్నకు మహారాష్ట్ర కాంగ్రెస్ నేత సచిన్ సావంత్ ఘాటుగా స్పందించారు. బీజేపీ చూపిస్తున్న వాట్సాప్ సందేశంలో దానిని పంపినవారి పేరు, నంబరు లేవన్నారు. దానికి ఏమాత్రం విలువ లేదన్నారు. తమకు కృత్రిమ మద్దతు ఇవ్వాలని కళాకారుల చెవి నులిమే కళలో నిపుణులు బీజేపీవారే నన్నారు. కాంగ్రెస్‌కు అటువంటి నైపుణ్యం లేదన్నారు. యూపీఏ ప్రభుత్వ పాలనా కాలంలో కొందరు సెలబ్రిటీలు ఇచ్చిన ట్వీట్లు మనకు గుర్తు లేవా? అన్నారు. అదే విధంగా రైతుల నిరసనల సమయంలో సెలబ్రిటీల ట్వీట్లు గుర్తున్నాయన్నారు. నియంతృత్వ, విభజనవాద బీజేపీ ఎజెండాకు వ్యతిరేకంగా నిలవడానికి చాలా ధైర్యం ఉండాలన్నారు. భారత్ జోడో యాత్రలో పాల్గొంటున్నవారు మన దేశానికి మద్దతిస్తున్నారని చెప్పారు. యాత్రలో పాల్గొంటున్న సెలబ్రిటీల నిజాయితీని మసకబార్చేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు తమ దృఢనిశ్చయాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయన్నారు. తమ యాత్ర సరైన బాటలో నడుస్తోందని బీజేపీ వ్యాఖ్యలు రుజువు చేస్తున్నాయన్నారు.

## హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీస్ సెంటర్



(మొదటి పేజి తరువాయి) ఉద్యోగాల కల్పన జరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ప్రారంభించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ భవిష్యత్‌లో రూ. 36,300 కోట్ల పెట్టుబడులు పెడుతామని చెప్పిన ప్రకటనను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సెంటర్ దేశంలో ప్రగతిశీల డేటా సెంటర్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు.

# బీహార్‌లో అంగన్‌వాడీ కార్యకర్తల ఆందోళన

**రోడ్డెక్కిన 60వేలమంది కార్యకర్తలు● ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్**



పాట్నా,నవంబర్22(సమ సమాజం): బీహార్‌లో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం స్పందించకపోవడంతో రెండు రోజులుగా దాదాపు 60 వేల మంది అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్డెక్కారు. జీతాలు పెంచాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించాలని వాళ్లు ప్రధాన డిమాండ్ చేస్తున్నారు. దాంతో, దాదాపు 60 వేల అంగన్‌వాడీలు మూతపడ్డాయి. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్నందున సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు అసెంబ్లీ ముందు ధర్నాకు దిగారు. మంగళవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా తమ ఆందోళనను ఉధృతం చేశారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ. 18వేలు, సహాయకులకు నెలకు రూ.9 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నెలకు రూ.5 వేల పెన్షన్, విధుల్లో ఉండగా చనిపోయిన వ్యక్తుల కుటుంబసభ్యులకు రూ. 5 లక్షలు చెల్లించాలని వాళ్లు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ధర్నా విరమించే ప్రసక్తే లేదని అంగన్‌వాడీల అధ్యక్షురాలు సుమిత్రా మొహపాత్ర స్పష్టం చేశారు. 'మా డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వందకు పైగా ఉత్తరాలు రాశాం. వాటికి ప్రభుత్వం స్పందించక పోగా మాపై మరింత పనిభారాన్ని మోపింది. దాంతో, ప్రభుత్వానికి 15 రోజుల నోటీసు ఇచ్చి, ధర్నాకు దిగాం' అని అఖిల భారతీయ అంగన్‌వాడీ మహాసంఘం సెక్రెటరీ అంజలి పటేల్ చెప్పింది. ప్రస్తుతం బీహార్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ. 7,500 మాత్రమే చెల్లిస్తున్నారు.

## అన్నదాతలపై కక్ష కట్టిన కేంద్ర సర్కార్

**పిఎం కిసాన్ లబ్ధిదారలు సంఖ్య కుదింపు దారుణం**

**మోడీ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి**



హైదరాబాద్,నవంబర్22(సమ సమాజం): దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. వ్యవసాయానికి రైతులను దూరం చేసే విధంగా కేంద్రం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. పీఎం కిసాన్ లబ్ధిదారులను కేంద్రం క్రమక్రమంగా తగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019, ఫిబ్రవరిలో ఈ పథకాన్ని అమలు చేసినప్పుడు లబ్ధిదారుల సంఖ్య పదకొండున్నర కోట్లుగా ఉండగా, రానురాను ఆ సంఖ్యను మూడున్నర కోట్లకు తగ్గించారు. లబ్ధిదారుల సంఖ్య తగ్గించి రైతుల ఉసురు తీసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి టీఆర్‌ఎస్ ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పీఎం కిసాన్ లబ్ధిదారులను ఛత్తీస్‌గఢ్‌లో 94 శాతం తగ్గించారు. అన్ని రాష్ట్రాల్లో దాదాపు ఇదే పరిస్థితి ఉందన్నారు. వ్యవసాయ కరెంట్ మోటార్లకు మీటర్లు బిగించడంపై దేశ వ్యాప్తంగా పోరాటం మొదలైంది. యూపీలో ఎన్నికలప్పుడు ఒకటి చెప్పారు. ఇప్పుడు మరొకటి చేస్తున్నారు. అందుకే అక్కడి రైతులు రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మహారాష్ట్రలో గత ఆరు నెలల్లో 1800 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మోదీకి లేఖలు రాసి మరీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. దేశ వ్యాప్తంగా రైతులు మరో పోరాటానికి సిద్ధం అవుతున్నారని ఎమ్మెల్సీ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్రం రైతుల కోసం ఏమి చేయడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం రైతుల కోసం అన్నీ చేస్తోందని పేర్కొన్నారు. రైతు బంధు పథకాన్ని అమలు చేయాలని చాలా రాష్ట్రాల రైతులు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణలో పది సీజన్లలో ఇప్పటి వరకు రూ. 57 వేల కోట్లకు పైగా రైతుబంధు కింద అందించామని చెప్పారు. ప్రారంభంలో 130 లక్షల ఎకరాలకు సాయం అందితే.. ఇప్పుడు 150 లక్షల ఎకరాలకు చేరిందని రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రెండోరోజు సిట్ విచారణకు హాజరైన శ్రీనివాస్

(మొదటి పేజి తరువాయి) గంటల పాటు ప్రశ్నించింది. ఫాంహౌస్ కేసుకు సంబంధించి సిట్ అడ్వొకేట్ శ్రీనివాస్, బీఎల్ సంతోష్, తుషార్, జగ్గు స్వామిలను సోమవారం విచారణకు పిలిచింది. అయితే శ్రీనివాస్ మినహా మిగిలిన ముగ్గురు విచారణకు గైర్హాజరయ్యారు. దీంతో అధికారులు పరారీలో ఉన్న జగ్గు స్వామిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు




# చలన చిత్రం

# అవతార్-2 పై ఆసక్తిగా చూస్తున్న ప్రపంచం




ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ సినిమాలలో ముందు వరుసలో నిలుస్తున్న మూవీ 'అవతార్ 2'. జేమ్స్ కెమెరూన్ అద్భుత సృష్టి 'అవతార్' కు సీక్వెల్ గా తెరకెక్కుతున్న ఈ మూవీ కోసం యావత్ ప్రపంచం మొత్తం ఆశ్చర్యంతో ఎదురుచూస్తోంది. 2009లో పండోరా అంటూ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసి అద్భుతమైన విజువల్స్ తో అబ్బుర పరిచిన జేమ్స్ కెమెరాన్ దాదాపు 13 ఏళ్ల విరామం తరువాత మరోసారి అదే తరహాకు మించి విజువల్ వండర్ గా 'అవతార్ 2'ని తెరపైకి తీసుకొస్తున్నారు. 2009లో విడుదలైన 'అవతార్' వరల్డ్ వైడ్ గా ఎపిక్ వండర్ అనిపించుకోవడమే కాకుండా ఊహకందని స్థాయిలో వరల్డ్ వైడ్ గా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సేనామిని సృష్టించి అన్ బీటబుల్ రికార్డ్స్ ని నమోదు చేసింది. ఎపిక్ సైన్స్ ఫిక్షన్ గా తెరకెక్కిన ఈ మూవీకి సీక్వెల్ గా రానున్న మూవీ 'అవతార్ : ది వే ఆఫ్ వాటర్'. సముద్ర గర్భంలో ఊహకందని విజువల్స్ తో పార్ట్ 1 కి మించి విజువల్ వండర్ గా ఈ మూవీని తెరకెక్కించారు. డిసెంబర్ 16న ఈ మూవీని అత్యంత భారీ స్థాయిలో వరల్డ్ వైడ్ గా 3డీ ఐమ్యాక్స్ ఫార్మాట్ లలో రిలీజ్ చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ ట్రైలర్ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ఆశగా ఎదురుచూసిన ప్రేక్షకులని సర్ ప్రైజ్ చేస్తూ 'అవతార్ 2' మేకర్స్ రెండు వారాల క్రితం ఫస్ట్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఇది ఇంత వరకు వున్న అంచనాల్ని అమాంతం పెంచేసింది.తాజాగా మరో ట్రైలర్ ని విడుదల చేశారు. పండోరా సమీపంలోని సముద్ర జీవితానికి అలవాటు పడిన జేక్ నేయిటిరి ..వారి కుటుంబం..పిల్లల చేసే విన్యాసాలు.. మనుగడ కోసం వారు పడే ఇబ్బందులు.. తమ తెగ వారి కోసం జేక్ నేయిటిరి చేసే యుద్ధ విన్యాసాలు.. సముద్ర గర్భంలో వింత జీవులని వారి వాహనాలుగా మలుచుని చేసే విన్యాసాలు.. శత్రు వర్గంపై చేసే యుద్ధం వంటి విజువల్స్ అబ్బుర పరుస్తున్నాయి. 'అవతార్'ని మించి 'అవతార్ 2' వుంటుందని సెకండ్ ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఊహకందని విజువల్స్ పాత్రల విన్యాసాల నేపథ్యంలో ఆత్యంతం సాగిన ట్రైలర్ సినిమాపై అంచనాల్ని తారా స్థాయికి చేరుస్తోంది. రెండ నిమిషాల నిడివితే సాగిన ఈ ట్రైలర్ లో ప్రతీ ఫ్రేమ్ ఓ అద్భుతమే అన్నట్టుగా వుంది. ప్రీ సీన్ ఆకట్టుకుంటోంది. పార్ట్ 1తో సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన జేమ్స్ కెమెరాన్ పార్ట్ 2 తో సముద్ర గర్భంలో దాగివున్న అద్భుత ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్నాడు. సముద్ర గర్భంలో చేసే యుద్ధ విన్యాసాలు.. అబ్బుర పరుస్తున్నాయి. వరల్డ్ వైడ్ గా 120 భాషల్లో విడుదలవుతున్న ఈమూవీని మన ఇండియాలో మొత్తం 7 భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు. ఊహకందని విధంగా ఈ మూవీ బిజినెస్ రికార్డు స్థాయిలో జరగుతోందని ఇప్పటికే ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. భారీ అంచనాల మధ్య డిసెంబర్ 16న విడుదలవుతున్న ఈ మూవీ కోసం ప్రేక్షకులు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జేక్ పాత్రలో సామ్ వర్తింగ్టన్ నుయిట్రీ పాత్రలో జోయి సల్దానా నటించారు. 3డీతో పాటు ఐమాక్స్ 4డీఎక్స్ ఫార్మాట్ లలో ఈ మూవీ రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే ఈ మూవీ కోసం దేశ వ్యాప్తంగా వున్న చాలా వరకు థియేటర్లలని రినోవేట్ చేయడం విశేషం.

# 25 నుంచి ఓటిటిలో మీట్ క్యూట్ వెబ్ సిరీస్




హీరో నాని అక్క దీప్తి గంటా దర్శకత్వం వహించిన ఫస్ట్ వెబ్ సిరీస్ 'మీట్ క్యూట్' నాని సమర్పణలో తిపిర్నేని ప్రశాంతి నిర్మించారు. ఐదు కథల ఆంథాలజీ సిరీస్ ఈ నెల 25 నుండి సోనీ లివ్‌లో స్ట్రీమ్ అవనుంది. ఈ సందర్భంగా వెబ్ సిరీస్ విశేషాల గురించి నాని, దీప్తి ఇలా ముచ్చటించారు. ఈ స్క్రిప్ట్ కొద్ది పేజీలు చదివేసరికి ఇంటరెస్టింగ్‌గా అనిపించి కథలో లీనమయ్యాను. అక్క కాకుండా ఇదే స్క్రిప్ట్‌ను మరొకరు రాసినా ప్రొడ్యూస్ చేసేవాడిని. ఇందులోని క్యారెక్టర్స్, డైలాగ్స్, సిట్యువేషన్స్ అన్నీ చాలా నేచురల్‌గా ఉంటాయి. ఓటీటీ కోసమే తీశాం. సినిమాల్లో ఉండే డ్రామా ఇందులో కనిపించదు. కానీ ఇందులో క్యారెక్టర్స్, వాళ్ల ముగింపు ఆసక్తి కలిగిస్తుంది. సిరీస్ అంతా ప్లెజెంట్‌గా ఉంటుంది. ఏదో ఒక మంచి విషయాన్ని నేర్చుకుంటాం. నా సిస్టర్ డైరెక్టర్ కనుక ఇందులో నేను నటిస్తానని చాలామంది ఊహించారు. కానీ ఇందులో నాకు క్యారెక్టర్ లేదు. కథలో అవకాశం లేకుండా నటిస్తే కావాలనే కనిపించినట్లు ఉంటుంది. ఇలాంటి మంచి కంటెంట్ నా దగ్గరకు వచ్చిన ప్రతిసారి వాల్ పోస్టర్ సంస్థ ద్వారా నిర్మిస్తాం' అన్నాడు నాని. దీప్తి మాట్లాడుతూ 'గతంలో నేనొక షార్ట్ ఫిలిం తీశా. ఆ తర్వాత 'మీట్ క్యూట్' అని ఒక కథ రాసి నానికి వినిపించా. మరికొన్ని రాస్తే అన్నీ కలిపి ఆంథాలజీ చేయొచ్చు అన్నాడు. తను చెప్పాడని కాకుండా నన్ను ఇన్‌స్పైర్ చేసే ఆలోచన వచ్చాకే మిగతా కథలు రాశా. ప్రయాణాల్లో తెలియని వ్యక్తులను పరిచయం చేసుకుని మాట్లాడటం నాకు అలవాటు. అలాంటి అపరిచిత వ్యక్తుల మధ్య సంభాషణ ఎలా ఉంటుంది అనే ఊహతో ఈ స్క్రిప్ట్ మొదలుపెట్టా. మన లైఫ్‌లో ఎదురయ్యే ప్లెజంట్ మూమెంట్స్ తో పాటు వివిధ సందర్భాలను ఈ కథల్లో చూపిస్తాం. సత్యరాజ్, రోహిణి, అశ్విన్, ఆదా శర్మ లాంటి మంచి ఆర్టిస్టులు నా కథలోకి రావడం సంతోషాన్నిచ్చింది. అర్బన్ బేస్డ్ స్టోరీస్ అయినప్పటికీ ప్రేక్షకులందరికి కనెక్ట్ అయ్యేలా ఉంటాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి ఫీల్ గుడ్ స్క్రిప్ట్లు రాసి డైరెక్ట్ చేస్తాను' అని చెప్పారు.

# అల్లరి నరేశ్ ఫన్ థ్రిల్‌గా ఉంటుంది: శ్రీవిష్ణు



అల్లరి నరేష్, ఆనంది జంటగా ఎ.ఆర్.మోహన్ దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన చిత్రం 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'. ఈ నెల 25న సినిమా విడుదలవుతున్న సందర్భంగా ఇటీవల ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. గెస్ట్‌గా వచ్చిన హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ 'అల్లరి నరేష్ ఫన్ చేస్తే చాలా ఎంజాయ్ చేస్తాం. అలాగే గమ్యం, నాంది లాంటి డిఫరెంట్ మూవీస్‌తోనూ మెప్పించారు. ఆయన మరిన్ని గొప్ప పాత్రలు చేయాలి. కానీ ఇందులో 40 శాతం కామెడీ వుంటుంది. 60 శాతం ఎమోషన్ వుంటుంది. అన్ని భాషల్లో ఆకట్టుకునే సత్తా వున్న సినిమా ఇది' అన్నాడు. 'నా లైఫ్‌లో ఇది చాలా స్పెషల్ మూవీ. మూడు నెలల బేబీతో షూట్‌లో జాయినయ్యా. టీమ్ ఇచ్చిన సపోర్ట్‌ని ఎప్పుడూ మర్చిపోలేను' అంది ఆనంది. దర్శకుడు మాట్లాడుతూ 'ఇది నా 17 ఏళ్ల కల. ఈ కలని నిజం చేసిన అల్లరి నరేష్ గారికి లైఫ్ లాంగ్ థాంక్స్ చెబుతూనే వుంటా. ప్రజల జీవితాన్ని తెరపై చెప్పాలనే కోరికే 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం' కథ' అని చెప్పాడు. ఈ సినిమాని సూపర్ స్టార్ కృష్ణ గారికి అంకితం చేస్తున్నాం అన్నారు నిర్మాత రాజేష్ దండా. దర్శకులు ఇంద్రగంటి మోహన కృష్ణ, తిరుమల కిశోర్, విఐ ఆనంద్, విజయ్ కనకమేడల, వశిష్ట, రామ్ అబ్బరాజు, నిర్మాతలు సతీష్ వర్మ, అభిషేక్ అగర్వాల్ కూడా కార్యక్రమానికి హాజరై మూవీ టీమ్‌కి ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# శ్రీకాంత్,ఊహల విడాకుల పుకార్లు

## సోషల్ మీడియా ప్రచారంపై శ్రీకాంత్ ఆగ్రహం



ఇటీవల కాలంలో సినీ ఇండస్ట్రీలో అనేక సెలబ్రిటీ జంటలు తమ వైవాహిక జీవితాలకు స్వస్తి పలుకుతూ విడాకులు తీసుకుంటున్నారు. గడచిన కొన్ని నెలల్లో బాలీవుడ్ నుంచి టాలీవుడ్ - కోలీవుడ్ వరకు ప్రేమ వివాహం చేసుకున్న పలువురు సినీ జంటలు విడిపోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు సీనియర్ జంట శ్రీకాంత్ - ఊహ కూడా విడాకులు తీసుకోనున్నట్లు సోషల్ మీడియాలో రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో తనూ - ఊహ విడాకులు తీసుకుంటున్నట్లుగా ఫేక్ న్యూస్ స్ప్రెడ్ అవ్వటం పట్ల హీరో శ్రీకాంత్ తీవ్రంగా స్పందించారు. కొన్ని వెబ్సైట్స్ యూట్యూబ్ ఛానల్స్ లో ప్రచారంలో ఉన్న పుకార్లను ఖండించారు.శ్రీకాంత్ ఓ ప్రకటన విడుదల చేస్తూ.. 'ఇలాంటి నిరాధారమైన పనికిమాలిన వార్తలను ఎవరు పుట్టిస్తున్నారు? గతంలో నేను చనిపోయినట్లుగా ఒక పుకారు పుట్టించి నా కుటుంబ సభ్యులను తీవ్ర ఆందోళనకు గురి చేశారు. ఇప్పుడు తాజాగా మేము ఆర్థిక ఇబ్బందుల కారణంగా విడాకులు తీసుకుంటున్నాం అంటూ ఒక న్యూసెన్స్ క్రియేట్ చేశారు. కొన్ని వెబ్సైట్స్ లో వచ్చిన ఈ ఫేక్ న్యూస్ ను తన ఫ్రెండ్స్ ఊహకు ఫార్వర్డ్ చేయడంతో తను కంగారుపడుతూ ఆ పోస్టులను నాకు చూపించింది. 'ఇలాంటివి ఏమాత్రం నమ్మద్దు.. ఆందోళన పడవద్దు' అని తనను ఓదార్చాను' అని చెప్పారు. అయితే ఏవో కొన్ని చిల్లర వెబ్సైట్స్ మరియు యూట్యూబ్ చానల్స్ వాళ్ళు చేసిన ఈ పని సోషల్ మీడియాలో విపరీతంగా స్ప్రెడ్ అవ్వడంతో బంధుమిత్రులందరూ ఫోన్ చేసి అడుగుతుంటే.. వివరణ ఇచ్చుకోవడం పెద్ద న్యూసెన్స్ గా అనిపిస్తుంది. ప్రస్తుతం నేనూ ఊహ నిన్న చెన్నై వచ్చి ఇక్కడి నుండి దైవ దర్శనానికి అరుణాచలం వెళ్తున్నాం. ఇలాంటి తరుణంలో ఈ పుకారు మా కుటుంబానికి చాలా చిరాకు తెప్పిస్తుందని అన్నారు. ఇది ఇంకా ఇంకా స్ప్రెడ్ అవ్వకుండా ఉండటం కోసం ఈ ప్రెస్ నోట్ రిలీజ్ చేస్తున్నాను. నా మీదనే కాకుండా చాలామంది ప్రముఖుల మీద ఇలాంటి నిరాధారమైన పుకార్లు స్ప్రెడ్ చేస్తున్న వెబ్సైట్స్ - యూట్యూబ్ ఛానల్స్ మీద సైబర్ క్రైమ్

# మరోమారు చైతూతో కృతిశెట్టి




నాగచైతన్య హీరోగా వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న సినిమా తెలుగు, తమిళ భాషల్లో వస్తోంది. బంగార్రాజు సినిమా తర్వాత కృతిశెట్టి మరోసారి నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ మూవీ నుంచి అదిరిపోయే ప్రీ లుక్ పోస్టర్ ఒకటి విడుదల చేశారు మేకర్స్. చైతూ ఇందులో శివ అనే పోలీసాఫీసర్‌గా కనిపించనున్నట్టు ప్రీ లుక్‌తో అర్థమవుతుంది. పోలీసులు శివ చుట్టూ చేరి పిస్తోళ్లు పట్టుకుని, అతన్ని అదిమిపట్టడం పోస్టర్‌లో చూడొచ్చు. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ నవంబర్ 23న విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రీ లుక్ పోస్టర్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు డైరెక్టర్. చిత్రంలో వెన్నెల కిశోర్, ప్రేమ్‌గీ అమరేన్, సంపత్ రాజ్, శరత్‌కుమార్, ప్రియమణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఇటీవలే హైదరాబాద్ లో ఎన్‌సీ 22 యాక్షన్ షెడ్యూల్ మొదలైంది. భారీ సెట్టులో యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఈ చిత్రంలో అరవింద్ స్వామి విలన్‌గా నటిస్తున్నాడు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇళయరాజా, యువన్ శంకర్ రాజా సంయుక్తంగా మ్యూజిక్ అందిస్తున్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in